బీటీకి నోచుకోని రహదారి

- గుంతలమయంగా మారిన ఆత్మకూరు–తుమ్మలపెన్‌పహాడ్ రోడ్డు
- బీటీ రోడ్డు మంజూరు కోసం ఏళ్ల తరబడి ప్రజల నిరీక్షణ



తుమ్మలపెన్‌పహాడ్‌కు వెళ్లే మట్టిరోడ్డు

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రమైన ఆత్మకూరు నుంచి తుమ్మలపెన్‌పహాడ్‌కు వెళ్లే రోడ్డు ఎన్నో ఏళ్లుగా బీటీకి నోచుకోవడంలేదు. మండల కేంద్రం నుంచి తుమ్మలపెన్‌పహాడ్, కోటపహాడ్, శెట్టిగూడెం, అస్లాతండాలతో పాటు మోతె మండలం, ఖమ్మం వెళ్లే వారికి ఈ రోడ్డు ప్రధానమైంది. మండల కేంద్రం ఎక్స్ రోడ్డు నుంచి తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి దాదాపు 3 కిలోమీటర్ల దూరం ఉండగా కేవలం 1 కిలో మీటర్ మాత్రమే బీటీ వేశారు. మిగిలిన రెండు కిలోమీటర్లు బీటీ వేయకపోవడంతో ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంతో ఈ రోడ్డు ప్రయాణించే పరిస్థితే ఉండదు. ఆయా గ్రామాల ప్రజలు ఎంపీడీఓ, తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, హాస్పిటల్, సంఘ బంధం పనులపై మండల కేంద్రానికి రావాలన్నా, మండల కేంద్రం నుంచి ఆయా గ్రామాలకు వెళ్లాలన్నా 5 కిలోమీటర్ల దూరమైన దాచారం మీదినుంచి చుట్టూ తిరిగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది.

పదేళ్లుగా మట్టి రోడ్డే..

ఆత్మకూరు మండలంలోని చాలా గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేసిన గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం.. ఎన్నో ఊర్లకు ప్రధాన రహదారి అయిన తుమ్మలపెన్‌పహాడ్ రోడ్డును మాత్రం పట్టించుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. సగం వరకు బీటీ వేసి 10 ఏళ్లు అవుతున్నా మిగిలిన రోడ్డుకు బీటీ మంజూరు చేయకపోవడంలో అధికారుల అలసత్వం ఉందని అంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై, బీటీ మంజూరు చేయకుండా తాత్కాలికంగా మట్టి పోసి లక్షల రూపాయలు కాజేస్తున్నారని పలువురు రైతులు, ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఆత్మకూరు ఎక్స్‌రోడ్డు నుంచి తుమ్మలపెన్‌పహాడ్‌కు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని, ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నాం



మండల కేంద్రం నుంచి తుమ్మలపెన్‌పహాడ్ మీదుగా పలు గ్రామాలకు ఇది ముఖ్యమైన రోడ్డు. ఎన్నో ఏళ్లుగ ఎదురుచూస్తున్నా బీటీకి నోచుకోవడంలేదు. వర్షా కాలంలో బురద, గుంతలతో రోడ్డు మొత్తం అధ్వానంగా మారుతోంది. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే బీటీ రోడ్డు నిర్మించాలి.

– సోమిరెడ్డి ధర్మారెడ్డి

క్లుప్తంగా

23న రామాయణ ప్రవచనం

భానుపురి : పట్టణంలోని భగవద్గీత మందిరంలో ఈనెల 23న సాయంత్రం 6గంటలకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, డాక్టర్ వోలేటి రవికుమారాచార్యతో 'శ్రీమద్రామాయణ వైభవం' అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం ఏర్పాటు చేసినట్లు భగవద్గీత మందిరం కార్యదర్శి మొరిశెట్టి రాంమూర్తి గురువారం ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామాయణ ప్రవచనాన్ని విని తరించాలని కోరారు.

అర్వపల్లి ఆలయం సందర్శన



అర్వపల్లిలోని ఆలయంలో పూజలు చేస్తున్న భద్రాచలం రామాలయ అర్చకులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం స్థానాచార్యులు కేశ స్థలసాయి, ఉపప్రధాన అర్చకుడు శ్రీనివాసరామానుజం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్ర విశిష్టతను అర్వపల్లి దేవస్థాన అర్చకుడు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్ తెలియజేశారు. కార్యక్రమంలో భద్రాద్రి క్షేత్ర వేదపారాయణదారులు ఆంజనేయ వరప్రసాదశర్మ, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ



కోటపహాడ్‌లో పోషణ్ పక్వాడలో పాల్గొన్న అంగన్‌వాడీలు, తదితరులు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని కోటపహాడ్ గ్రామంలో గురువారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత, వెయ్యి రోజుల పాటు గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీఓ శ్రీవాణి, సూపర్‌వైజర్ సునంద, కోటపహాడ్ పల్లెదవాఖాణ డాక్టర్ మహేష్, అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, ఉపేంద్ర, శిరీష, ఏఎన్‌ఎం నాగమణి, ఆశాలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

రేపాలలో నేటి నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

మునగాల : మండలంలోని రేపాలలో శ్రీస్వయంభు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నుంచి ఈనెల 28వరకు రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు రూ.400 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.పదివేలు, ద్వితీయ రూ.ఏడువేలు, తృతీయ రూ.4 వేలు, చతుర్థ బహుమతి రూ.మూడు వేల నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 9542567959, 9959909927 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు



మాట్లాడుతున్న తహసీల్దార్ రమణారెడ్డి

తుంగతుర్తి : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తహసీల్దార్ రమణారెడ్డి అన్నారు. మద్దిరాల రోడ్డు వెంట ఉన్న సర్వే నంబర్ 114ఏలో 18 గుంటల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. గురువారం ఆ భూమిలో హెచ్చరిక బ్యానర్ ు చేసి మాట్లాడారు. ప్రభుత్వ భూములను ఎవరైన ఆక్రమించినట్లు తెలిస్తే సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు అవుతారని అన్నారు. ఆయనతో పాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ అలీ, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కేంద్ర బలగాల కవాతు

అర్వపల్లి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను చైతన్యం చేయడంతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కేంద్ర పారామిలటరీ బలగాలు గురువారం అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంలలో కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా సూర్యాపేట డీఎస్పీ జి.రవి మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్‌ఐ ఎస్‌కే.యాకూబ్, ఏఎస్‌ఐ మేకల రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాజిరెడ్డిగూడెంలో కేంద్ర బలగాల కవాతులో పాల్గొన్న డీఎస్పీ రవి, సీఐ, ఎస్‌ఐ

రెండో రోజూ కొనసాగిన అధ్యయనోత్సవాలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సూర్యాపేట రూరల్ : మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం రెండవ రోజు అధ్యాయనోత్సవాలు కొనసాగాయి. యజ్ఞాచార్యులు మరిగంటి వరదాచార్యుల ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం ప్రభందసేవాకాలం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజ బాబురెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగ పండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ, గంపల శంకర్ పాల్గొన్నారు.

కూలీలకు పనులు లేక ఇబ్బందులు



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు

పెన్‌పహాడ్ : వ్యవసాయ కూలీలు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి ప్రభుత్వం 200రోజులు ఉపాధి హామీ పనులను కల్పించి ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు డిమాండ్ చేశారు. గురువారం దూపహాడ్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయంపై ఆధారపడిన కార్మికులు వ్యవసాయ పనులు లేకపోవడంతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని.. ప్రభుత్వం వెంటనే సాగర్ జలాలను విడుదల చేసి లిఫ్టుల ద్వారా చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. దూపహాడ్ గ్రామంలో బీపీఎం లేకపోవడంతో కూలీలు లింగాల గ్రామానికి వెళ్లి ఉపాధి వేతనాలను తీసుకుంటున్నారని, ప్రభుత్వం వెంటనే దూపహాడ్ గ్రామానికి బీపీఎంను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీను, కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, ఉపాధి కూలీలు మంజుల, నీలిమ, కవిత, ఉపేంద్ర, వెంకన్న, మల్లయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు



అర్వపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి : అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపు ఖాయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎనికల్లో అన్ని స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని చెప్పారు. ఈ ఎన్నికలతో బీఆర్‌ఎస్ కనుమరుగవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి వెళ్లాలనుకునే నాయకులు, కార్యకర్తలు.. కాంగ్రెస్‌లో చేరవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, సుంకరి జనార్దన్, ఝెల్సోజు నరేష్, అలువాల వెంకటస్వామి, బైరబోయిన మహరాజు, బింగి శ్రీకాంత్, సంపత్, భిక్షం పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు వనగండ్ల సోమయ్య, పెరమాండ్ల అనంతరావు ఇటీవల మృతి చెందారు. దీంతో మృతుల కుటుంబ సభ్యులను గురువారం తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, కౌన్సిలర్లు అనసూర్య, సరిత, పాలకుర్తి రాజయ్య, సుంకరి జనార్దన్, పేరాల వీరేష్, ఉపేందర్, వెంకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రానికి చెందిన మంగళపల్లి ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి చిత్రపటానికి ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రాంమూర్తి, అజయ్, పరశురాములు, ముత్తిలింగం, ప్రవీణ్‌రెడ్డి, దీప్లా నాయక్, బీజేపీ జిల్లా కార్యదర్శి సాయిబాబ ఉన్నారు.



తిరుమలగిరి : మృతుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



తుంగతుర్తిలో మృతుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

జీవకోటికి నీరే ప్రాణాధారం

సూర్యాపేటటౌన్ : జీవకోటికి నీరే ప్రాణాధారమని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ వి. శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 22న ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. శుక్రవారం వరల్డ్ వాటర్ డేను పురస్కరించుకొని విద్యార్థులకు నీటి సంరక్షణ – మన బాధ్యత అనే అంశంపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జేవీవీ జిల్లా అధ్యక్షుడు గోళ్లమూడి రమేష్‌బాబు తెలిపారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ సదస్సు ఉంటుందని చెప్పారు. అనంతరం పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జేవీవీ సభ్యులు పాల్గొన్నారు.

నామినేషన్ తిరస్కరణ

చివ్వెంల : సూర్యాపేట బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా గురువారం నిర్వహించిన స్క్రూటినీలో ఒక నామినేషన్ తిరస్కరించినట్లు ఎన్నికల అధికారి గూడూరి శ్రీనివాస్ తెలిపా రు. లైబ్రరీ సెక్రటరీకి నామినేషన్ దాఖలు చేసిన పల్లెటి రాముడు అదే పదవికి నామినేషన్ వేసిన ఎండీ లతీఫ్‌కు మద్దతు తెలిపారు. దీంతో పల్లెటి రాముడు నామినేషన్ తిరస్కరించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

మిషన్ భగీరథ ప్లాంట్ ఎదుట వర్కర్ల ధర్నా



మిషన్ భగీరథ ప్లాంట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

నూతనకల్ : పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ మిషన్ భగీరథ కార్మికులు గురువారం నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య మాట్లాడారు. కార్మికులకు ఐదు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పెండింగ్ వేతనాల విషయమై కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని అన్నారు. సమస్యను పరిష్కరించాలని పది రోజుల క్రితం డీఈ అశోక్‌కు సమ్మె నోటీస్ అందించినప్పుడు రెండు రోజుల్లో వేతనాలు చెల్లిస్తామని అన్నారని తెలిపారు. కానీ ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో తిరిగి ధర్నా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చివరకు యాజమాన్య ప్రతినిధి బృందం వచ్చి సమస్యను పరిష్కరించి వేతనాలు పెంచుతామని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ల గోపాల్, కూసు ఉప్పలయ్య, పగిళ్ల నాగరాజు, బత్తుల హరికృష్ణ, గంటా రామకృష్ణ, జటంగి శేఖర్, రచ్చ రాము, కటకం సైదులు, ఉపేందర్, సైదులు, సంపత్, మహేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు బీమా సౌకర్యం



మేస్త్రీలను సన్మానిస్తున్న కంపెనీ అధికారులు

అర్వపల్లి : భవన నిర్మాణ కార్మికులకు త్వరలో మహా సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు ఆ కంపెనీ నల్లగొండ ఉమ్మడి జిల్లా టెక్నికల్ అధికారి బి.సాయికుమార్ చెప్పారు. గురువారం అర్వపల్లిలో శ్రీలక్ష్మీ ఐరన్, హార్డ్‌వేర్ ఆధ్వర్యంలో మండలంలోని భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీలకు వృత్తిపరమైన శిక్షణను నిర్వహించారు. ఏప్రిల్ 1 నుంచి భవన నిర్మాణ కార్మికులకు ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేస్త్రీలను సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్ సుల్తాన్ నరేష్, మేస్త్రీలు కుంభం మధుసూదన్, కూర శంకర్, పాల్వాయి లింగమల్లు, కుంభం గణేష్, బైరబోయిన లక్ష్మయ్య, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దు



సోషల్ ఆడిట్‌లో పాల్గొన్న అధికారులు

తుంగతుర్తి : ఉపాధిహామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలని, పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దని డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలో పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీలో జరిగే ప్రతి పనిని జాగ్రత్తగా చేయించాలని, తేడాలు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పనిని సోషల్ ఆడిట్ ద్వారా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధిహామీ పనుల్లో రూ.4,45,517 అవినీతి జరిగిందని, వాటి రికవరీకి ఆదేశించినట్లు తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు శైలజ, శిరీషా, ఎంపీడీఓ శేషుకుమార్, ఎంపీఓ భీంసింగ్, ఏపీఓ కృష్ణ, టీఏలు, ఎఫ్‌ఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

అర్వపల్లి : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. కుంచమర్తి గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో వీఎల్‌ఓ కేవీఎస్ పద్మ, సిబ్బంది యాదగిరి, యాకయ్య, రైతులు మన్నె వెంకన్న పాల్గొన్నారు.

టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్ : పశువులకు ఉచితంగా అందించే గాలికుంటు నివారణ టీకాలను రైతులు సద్వినియోగం మండల ఇన్‌చార్జ్ వైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్ అన్నారు. గురువారం పొట్లపహాడ్, దూపహాడ్ గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, జేవీఓ స్వరూప్, గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

వెంకటస్వామి ఆశయసాధనకు కృషి చేయాలి



నివాళులర్పిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

సూర్యాపేటటౌన్ : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి ఆశయ సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్. రాములు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో అప్పారి వెంకటస్వామి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాములు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వెంకటస్వామి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు 25 సంవత్సరాల పాటు ప్రధాన కార్యదర్శిగా పని చేసి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్. సోమయ్య, నాయకులు జె.యాకయ్య, కె.అరుణ భారతి, జి.వెంకటయ్య, సీహెచ్.వీరారెడ్డి, బి.పాపిరెడ్డి, ఆడం, రమేష్, డి.శ్రీనివాసాచారి, ఆనంద్, సత్యనారాయణ, శ్రీను, కరుణాకర్‌రెడ్డి, శ్రీనయ్య, సైదా, బాలాజీ, కృష్ణ, రాఘవులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి



మద్దిరాల : బోరును పరిశీలిస్తున్న తహసీల్దార్



పెన్‌పహాడ్ : మాట్లాడుతున్న ఎంపీపీ భిక్షం

పెన్‌పహాడ్ : గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా తగిన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందించడంతో పాటు గ్రామాలకు అందుబాటులో ఉన్న రైతుల బోర్లను అద్దెకు తీసుకొని నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. దోమల బెడద లేకుండా ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీఓ నరేష్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

మద్దిరాల : ఎండల తీవ్రత పెరుగుతున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు ముందస్తు చర్యలను చేపట్టాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. మండల పరిధిలోని రెడ్డిగూడెంలో తాగునీటి సమస్య ఉందని తన దృష్టికి రావడంతో గురువారం ఆ గ్రామానికి చెందిన బోరును పరిశీలించారు. బోరు పనిచేయడంలేదని స్థానికులు తెల్పగా.. తొందరగా మరమ్మతులు చేయించి గ్రామానికి నీటిని అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన పాలకుర్తి వెంకన్న తాటిచెట్టుపై నుంచి పడి ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, జమ్మిలాల్, పేరాల వీరేష్, అంబేద్కర్, రమేష్, యుగేంధర్, మహేందర్, శ్రీనివాస్, బాలకృష్ణ పాల్గొన్నారు.

కొమ్ము అవిలయ్య మృతికి సంతాపం

మద్దిరాల : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొమ్ము అవిలయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. దీంతో అతడి మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేట్నేని శ్రీనివాస్, హమీద్, వినోద్, తదితరులు ఉన్నారు.

పుప్పాల సత్తమ్మ మృతి ఉద్యమానికి తీరని లోటు

ఆత్మకూర్ (ఎస్) : పుప్పాల సత్తమ్మ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ అన్నారు. గురువారం టీపీటీఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పుప్పాల వీరన్న మాతృమూర్తి పుప్పాల సత్తమ్మ మృతిచెందగా ఆమె భౌతికయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియల్లో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పాని కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు సుభాన్, పూలన్, ముస్కు వెంకట్‌రెడ్డి, రవి కుమార్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి గంట నాగయ్య, నాయకులు కునుకుంట్ల సైదులు, కిరణ్ కుమార్, దేశోజు మధు, కంచనపల్లి సైదులు, జిలేరు, నర్సిరెడ్డి, మైబెల్లి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద నగదు పట్టివేత



తిరుమలగిరి : ఈదులపర్రె తండా చెక్‌పోస్టు వద్ద నగదును స్వాధీనం చేసుకుంటున్న అధికారులు



మద్దిరాల : కుంటపల్లి చెక్‌పోస్టు వద్ద నగదును స్వాధీనం చేసుకుంటున్న ఎస్‌ఐ మధునాయుడు

తిరుమలగిరి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపర్రె తండా చెక్‌పోస్టు వద్ద గురువారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రూ. 2,51,800లు పట్టుబడ్డాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అర్వపల్లి మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన బి.సైదుల వద్ద రూ.95000లు, బి.సోమయ్య వద్ద రూ.51,800లు, కె.గోవింద్ వద్ద రూ.53000లు, నర్సయ్య వద్ద రూ. 52000ల నగదు పట్టుబడింది. తనిఖీల్లో ఎస్‌ఓటీ టీం అధికారులు జాన్ మహ్మద్, ముత్తయ్య, ఎస్‌ఐ సత్యనారాయణ, చందు, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా జిల్లా సరిహద్దు ప్రాంతమైన కుంటపల్లిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద గురువారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీలో సరైన ఆధారాలు లేని రూ. 1,70,000లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్‌ఐ మధునాయుడు తెలిపారు. ఎన్నికల దృష్ట్యా వాహనదారులు రూ.50,000ల పైన నగదును తమ వెంట తీసుకెళ్లేటప్పుడు తప్పకుండా సంబంధిత ధ్రువ పత్రాలను కలిగి ఉండాలని అన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది వెంకన్న, అశోక్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

మునగాల : యాసంగి సీజన్‌లో పండించిన ధాన్యం కొనేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని, అయినా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం తగదన్నారు. రైతులు ధాన్యాన్ని దళారీలు, మిల్లర్లకు తక్కువ ధరకు విక్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, మిల్లర్లతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందేవిధంగా కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో దేవరం శ్రీనివాసరెడ్డి, చింతకాయల నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్ర పరిశీలకుడి తనిఖీ

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్, కేజీబీ వీలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలను గురువారం రాష్ట్ర పరిశీలకుడు రమణకుమార్ పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని చెప్పారు. అలాగే ఈ కేంద్రాలను ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంఈఓ బాలు నాయక్ సందర్శించారు.